కర్నూలు | నంద్యాల
వార్త
29 జూన్ 2025 ఆదివారం పేజీలు 4

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా ఉంటున్నాం..

**: రాష్ట్ర మంత్రి టీజీ భరత్‌సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్**

**కర్నూల్ హాస్పిటల్ జూన్ 28 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని ఆయన కార్యాలయంలో 9 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆయన అందజేశారు. జి.రాజుకు రూ.28వేలు, ఎన్.గిరిజా బాయ్‌కి రూ.55వేలు, ఎస్. బాలయ్యకు రూ.41,300, ఎం.లక్ష్మీదేవికి రూ.66,461, పి.రాజేష్ కుమార్ కు రూ.35వేలు, వి.సుబ్రహ్మణ్యంకు రూ.30,786, జి.సునీల్ కుమార్ రెడ్డికి రూ.1,31,655, రేష్మా అంజుమ్ కు రూ.83,826, కాసెట్టి మాధవికి రూ.32,255ల చెక్కులు మంత్రి టీజీ భరత్ అందజేశారు. మొత్తం రూ. 5,04,283ల చెక్కులు అందించినట్లు ఆయన తెలిపారు. ఆపద సమయంలో కర్నూలు నియోజకవర్గ ప్రజలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు అందుకున్న వారు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి టీజీ భరత్ ల మేలు మరిచిపోలేమని సంతోషం వ్యక్తం చేశారు.




## తుంగభద్ర నుండి నదికి నీరు విడుదల..!

**కర్నూలు, జూన్ 28 ,ప్రభాతవార్త ప్రతినిధి :** తుంగభద్ర జలాశయంలోకి 60,000 క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో ఉండటంతో మరియు జలాశయం ఇప్పటికే 61.88 టిఎంసి అడుగుల నీటిని నిల్వ చేయడంతో, ఆనకట్ట భద్రతను నిర్ధారించడానికి ఏ క్షణంలోనైనా నదిలోకి నీటిని విడుదల చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. "ఆనకట్ట క్రస్ట్ గేట్లు తెరిచి 25,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. అందువల్ల, ఆనకట్ట దిగువన ఉన్న నది ఒడ్డున నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని తుంగభద్ర బోర్డు శనివారం విడుదల చేసిన అత్యవసర బులెటిన్‌లో పేర్కొంది. 1,633 అడుగుల ఎత్తున్న ఆనకట్టలో ప్రస్తుతం నీటి మట్టం 1,620.20 అడుగులుగా ఉంది. 105.78 టీఎంసీ అడుగుల నిల్వ సామర్థ్యం కలిగిన ఈ జలాశయంలోకి ప్రతిరోజూ 4 టీఎంసీ అడుగులకు పైగా నీరు ప్రవహిస్తోంది. ఆనకట్ట క్రస్ట్ గేట్లు బలహీనంగా ఉన్నందున, ఈ వర్షాకాలంలో గరిష్టంగా 80 టీఎంసీ అడుగుల నీటిని మాత్రమే నిల్వ చేయాలని నిర్ణయించామని, అందువల్ల, ఇన్ ఫ్లో ఎక్కువగా ఉండటంతో, క్రస్ట్ గేట్లను తెరిచి వెంటనే నదిలోకి నీటిని విడుదల చేయడానికి చర్యలు తీసుకున్నామని తుంగభద్ర బోర్డు వర్గాలు తెలిపాయి. గత ఏడాది జూలై మూడవ వారంలో అనకట్ట దాదాపు నిండిపోవడంతో వరద నీటిని విడుదల చేసారు.



## వ్యవసాయంలో.. డ్రోన్ టెక్నాలజీ..!

- జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం
- ఎన్టీఆర్ వైద్య సేవపై విజిలెన్స్ కమిటీ
- పాత పాఠశాల భవనాల పరిశీలన
- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్





**కర్నూలు, జూన్ 28, ప్రభాతవార్త :** వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ని రైతులు వాడుకునేలా అవగాహన కల్పించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన వ్యవసాయం అనుబంధ శాఖలు, వైద్యం, ఆరోగ్యం, పారిశుద్ధం, విద్య అంశాల పై జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది.. సమావేశంలో మంత్రి టీజీ భరత్ తో పాటు కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఎమ్మెల్సీ మధుసూదన్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, కర్నూలు, నంద్యాల జిల్లాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయం పై జరిగిన చర్చలో భాగంగా డ్రోన్ ల మంజూరు కు సంబంధించి జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 35 కాగా ఇందులో 17 గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వివరించగా, మిగిలిన రైతు గ్రూపులను కూడా త్వరితగతిన ఏర్పాటు చేసి లక్ష్యాన్ని సాధించాలని మంత్రి జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. డ్రోన్ స్ప్రేయర్ ల వల్ల కలిగే ప్రయోజనాలు, లబ్ధి గురించి మండల వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా నెట్వర్క్ ఆస్పత్రులు రోగుల నుండి డబ్బు తీసుకుంటున్నారని ఆదోని ఎమ్మెల్యే ప్రస్తావించగా మంత్రి స్పందించి పథకం సక్రమంగా అమలయ్యేలా విజిలెన్స్ కమిటీని వేసి పర్యవేక్షించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు..ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆక్సిజన్ అంశంలో లక్షలు, కోట్లు ఖర్చు పెడుతున్నారని, అంత ధర ఉందా అని ఈ అంశం మీద దృష్టి పెట్టి, వెరిఫై చేయాలని మంత్రి డిఎంహెచ్ఓ ను ఆదేశించారు.. పారిశుద్ధం అంశంపై చర్చలో భాగంగా బ్లీచింగ్ పౌడర్ లో నాణ్యత ఉండాలని, స్థానికంగా కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే చోట నుంచి నాణ్యత గా ఉన్న బ్లీచింగ్ పౌడర్ సరఫరా చేస్తే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని మంత్రి తెలిపారు.. విద్య పై చర్చలో భాగంగా ఉమ్మడి జిల్లాలో 20 నుండి 25 సంవత్సరాలు దాటిన పాఠశాలల భవనాల స్థితిని తనిఖీ చేయించాలని మంత్రి ఉమ్మడి జిల్లాల డిఈఓ లను ఆదేశించారు. పాతపడిన భవనాల్లో పిల్లలకు ప్రమాదాలు జరుగకుండా ముందుగానే ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 80 వర్షపాతం నమోదు కావడం వల్ల విత్తనం వేస్తున్నారని, రైతులు ఎక్కువగా పత్తి విత్తనం సాగు చేస్తున్నందువల్ల పత్తి విత్తనాలకు సబ్సిడీ ఇవ్వాలని సూచించారు. గతంలో నకిలీ విత్తనాలతో ఆదోని ప్రాంత రైతులు తీవ్రంగా..

• వివరాలు 2లో

## అమ్మో..పులి..!

- గని గ్రామ రైతులను, ప్రజలను భయపెడుతున్న చిరుతపులి
- పులి కనిపిస్తే సమాచారం ఇవ్వండి
- ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ జి.కిరణ్‌కుమార్
- పులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి

**గడివేముల, జూన్28, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని గని గ్రామ పొలాల్లో శుక్రవారంనాడు రైతులకు పులి కనిపించడంతో గ్రామ సర్పంచ్ తులసమ్మ దృష్టికి తీసుకొచ్చారు. సర్పంచ్ ఈ విషయాన్ని ఫారెస్టు సిబ్బందికి తెలియజేశారు. ఫారెస్టు సిబ్బంది గ్రామంలోని పంట పొలాల పరిసరాల్లో పులి తిరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రలజు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే పులి కదలికలపై ఆయా పరిసర ప్రాంత పొలాల్లోని రైతులు, గ్రామ ప్రజలు ఇస్తున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఉన్నతాధికారుల ఆదేశల మేరకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ జి.కిరణ్‌కుమార్ తెలిపారు.



## చదువు చారెడు.. పుస్తకాలు మూరెడు..!

- బాల్యంపై బ్యాగుల భారం
- చిన్నారుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- స్థాయికి మించిన పుస్తకాల మోత
- విద్యార్థుల్లో పెరుగుతున్న అసహనం

**అమ్మ భుజం వెన్నునొప్పి వస్తుంది. కాళ్లు గుంజుతున్నాయంటూ పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన గణేష్ బ్యాగు టేబుల్‌పై పెట్టి విశ్రాంతికి ఉపక్రమించారు. ఇంటికి రాగానే నేరుగా ఏమితినలేడు. తాగలేడు. అసహనానికి గురవుతున్నారు. ఇది విద్యాసంవత్సరంలో ప్రతి ఇంట్లో పిల్లల అవస్థల పలుకులు. ఎందుకంటే వారు వయసుకు మించిన పుస్తకాల బరువుమోస్తున్నారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల యజమానులు ప్రీస్కూల్(ఎల్‌కెజి, యుకెజి)లోనే హోంవర్క్ డ్రాయింగ్ నోటుబుక్స్ ఇస్తూ కేజిల కొద్ది బరువున్న పుస్తకాలను కట్టబెడుతున్నారు. వాటిని రోజు స్కూల్‌కు మోసుకువెళ్లేందుకు పిల్లలు నానావస్థలు పడుతున్నారు. ఎల్‌కెజిలోనే సుమారు ఏడుకిలోల బరువు మోయాలంటే ఎంత దారుణంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.**



**ఆలూరు రూరల్, జూన్ 28,ప్రభాతవార్త** బుడిబుడి అడుగులతో హాయిగా చదువుకోవలసిన పిల్లలను పోటీతత్వం కారణంగా తల్లి దండ్రులు చదువుపేరుతో ఒత్తిడి తెస్తున్నారు. దీంతో బాధలు బయటకు చెప్పుకోలేక చిన్నారులు లోలోన మదనపడుతున్నారు. పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, కంపాక్సు, టిఫిన్‌బాక్సు, వాటర్‌బాటిళ్లు ఇలా వయసుకు మించిన అధికభారం మోస్తున్నారు. చదువు చారెడు పుస్తకాలు బారెడు అన్నచందంగా ఉంది. విద్యార్థులు చదువు పెరిగే కొద్ది పెరుగుతున్న బరువుతో వెన్నుపూస నొప్పివస్తున్నది. కొన్ని ప్రైవేటు పాఠశాలలు రెండు నుంచి మూడు అంతస్తుల్లో ఉండటంతో రెండు మూడుభవనాలు ఎక్కాలి స వస్తుంది. రోడ్డుపై నడవడమే భారం కాగా రెండు మూడు అంతస్తుల భవనాల మెట్టు ఎక్కడం ఎంతకష్టమో యాజమాన్యాలు గమనించడం లేదు. నాణ్యమైన చదువు పేరుతో ఉన్నతశిఖరాలకు చేరాలని ఆరాట పడుతున్నారేమోకాని వారి బరువు భారం గురించి ఈసుమైనంత....

• వివరాలు 2లో

## మహిళా పోలీసుల.. బదిలీలు..!

**: ఉమ్మడి కర్నూలు జిల్లా చెందిన 839 మందికి బదిలీలు.**

**కర్నూలు, జూన్ 28, ప్రభాతవార్త :** సాధారణ బదిలీల్లో భాగంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసులకు బదిలీల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 839 మంది బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మహిళా పోలీసులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు ర్యాంకింగ్ ప్రకారం పిలిచి పారదర్శకంగా గ్రామ, వార్డు మహిళా పోలీసుల బదిలీలు చేపట్టామన్నారు. బదిలీలు కోరుకునే ఉద్యోగిని తన స్వగ్రామం/వార్డు ఉండే సచివాలయం మినహా ఇతర సచివాలయాలను కోరుకోవాలని, ఖాళీల వారీగా ఉన్న సచివాలయాల ఆప్షన్లను కంప్యూటర్ డిస్ప్లే తెర పై ఉంచామని, అందులో మీకు నచ్చిన సచివాలయాన్ని ఎంపిక చేసుకొనే అవకాశం కల్పించామన్నారు. విజువల్ ఛాలెంజ్ (దృష్టి లోపం, అంధత్వం) , మెంటల్లీ డిసెబుల్డ్ (మేధో వైకల్యం), ట్రైబ్స్, దివ్యాంగులు, మెడికల్, స్పౌజ్, జనరల్ తదితరులను వారి సమస్యల ప్రాతిపదికను పరిగణనలోకి తీసుకొని ధ్రువీకరణ పత్రాలను వైద్యుల పర్యవేక్షణలో నిజ, నిర్ధారణ చేసుకుని పారదర్శకంగా బదిలీలు చేపట్టామన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ. బదిలీల ప్రక్రియ ముగిసిన తర్వాత జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆర్డర్ ప్రకారం ట్రాన్స్ఫర్ ప్రొసిడింగ్స్ విడుదల చేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా , ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, మహిళా పియస్ డిఎస్పీ శ్రీనివాసాచారి , పోలీసు వేల్ఫేర్ డాక్టర్ శ్రీమతి స్రవంతి, సిఐలు తేజమూర్తి, ఆధిలక్ష్మీ, విజయలక్ష్మీ , ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ సిబ్బంది, పోలీసులు ఉన్నారు.





## దోపిడేమో ఎక్కువ.. శిక్షేమో తక్కువ..!

• అక్రమ మైనింగ్ కేసు, చట్టపరమైన చర్యలలో జాప్యం..

**బ్యూరోక్రాటిక్ వ్యవస్థ గురించి పలు వివరాలతో కూడిన ఏడు పేజీల లేఖను న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి హెచ్.కె. పాటిల్ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సమగ్రమైన లేఖ రాశారు. గతవారం జరిగిన క్యాబినెట్ సమావేశానికి ముందు రోజు ఈ లేఖను సీఎంకు పంపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు తెలిపాయి.అక్రమ మైనింగ్ పై లోకాయుక్త దర్యాప్తు నివేదిక రాష్ట్ర మరియు జాతీయ రాజకీయాల్లో సంచలనం సృష్టించింది.**




**కర్నూలు, జూన్ 28 ,ప్రభాతవార్త ప్రతినిధి :** సీబీఐ దర్యాప్తుకు, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఉన్నతాధికార కమిటీ, రాష్ట్ర స్థాయిలో సీనియర్ ఐఏఎస్ అధికారి నేతృత్వంలోని కమిటీ ఏర్పాటు, సిట్, దర్యాప్తు వంటి అనేక దశలు ఉన్నాయి. అక్రమ మైనింగ్ కారణంగా కోట్ల టన్నుల ఇనుప ఖనిజం రవాణా/ఎగుమతి జరిగింది, రూ. 1.50 లక్షల కోట్ల విలువైన సంపద దోచుకోబడింది. ప్రజల సంపదను దుర్వినియోగం చేసిన ఈ కేసులో దశాబ్దంన్నర కాలంలో కొంతమందికి మాత్రమే శిక్ష పడింది. అక్రమ మైనింగ్ ద్వారా వచ్చిన డబ్బు రాష్ట్ర రాజకీయాలను నిర్దేశించింది, అనేక ప్రభుత్వాల పతనానికి కూడా దారితీసింది. అధికార మందగమనం కారణంగా నేరస్థులకు శిక్ష ఆశించినంతగా అమలుకాలేదని కఠినమైన సత్యాన్ని హెచ్.కె. పాటిల్ బయటపెట్టారు. అక్రమ మైనింగ్ కేసుల్లో 92.4 దర్యాప్తు కూడా జరగలేదు. లక్షల కోట్ల విలువైన దోచుకున్న సంపద ఖజానాకు తిరిగి రాలేదు. అధికార యంత్రాంగం దేశద్రోహ వైఖరి మరియు పరిపాలన ఉదాసీనత కారణంగా, దానిపై దర్యాప్తు జరగలేదు. చాలా తక్కువ కేసులలో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్ ) పురోగతి సాధించలేదు. అధికారుల జాప్యం కారణంగా ఈ అక్రమాలు ప్రభుత్వ ఫైళ్లలో మరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. దోచుకున్న సంపదను తిరిగి తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలను నా నేతృత్వంలోని క్యాబినెట్ సబ్‌కమిటీ సిఫార్సు చేసింది. కానీ అధికారుల అసమర్థత కారణంగా, రికవరీ ముందుకు సాగలేదు మరియు రాష్ట్రానికి న్యాయం జరగలేదు. డబ్బు, అధికారం ప్రభావంతో సంపదను దోచుకున్న వారు వ్యవస్థనే అపహాస్యం చేశారు. నేరస్థులను శిక్షించి, దోచుకున్న సంపద ఖజానాకు తిరిగి తేచ్చే అవకాశాలు తగ్గుతున్నాయని మంత్రి హెచ్.కె. పాటిల్ అన్నారు. మైనింగ్ అక్రమాలపై లోకాయుక్త డి డి ఓ , సబ్‌కమిటీ ఇచ్చిన ఆధారాలు మరియు పత్రాలు కనుమరుగు అయ్యేలోపు వాటిని రక్షించాలని మరియు తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రి పాటిల్ కోరారు. సిద్ధరామయ్య అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా వైఖరి తీసుకున్నారు. బెంగళూరు నుండి బళ్లారి వరకు ఆయన 320 కి.మీ పాదయాత్ర తర్వాత జరిగిన సంఘటనలను హెచ్.కె. పాటిల్ ఈ లేఖలో పేర్కొన్నారు. అక్రమ మైనింగ్ కుంభకోణం, పార్టీ చీలికలు మరియు ఇతర పరిణామాల కారణంగా..

• వివరాలు 2లో

## ముందే నాటితే.. ముంచేసింది..!

**కొత్తపల్లె, జూన్ 28, ప్రభాతవార్తః** వర్షాధారంగా సాగుచేసిన మొక్కజొన్న పంటకు మండలంలో గడ్డుకాలం ఎదురవుతుంది. ఈసారి నైరుతి రుతుపవనాలు ముందే రావడంతో అరకొరగా వర్షాలుపడ్డాయి. రైతన్నలు ఎంతో ఆశతో ఈసంవత్సరం వర్షాలు బాగుంటాయని మొదటి నుంచి విత్తనాలు వేశారు. కానీ కొన్ని రోజులుగా వర్షాలు పూర్తిగా ముఖం చాటేయడంతో పంటలు ఎండుముఖం పట్టాయి. నీటి వసతి ఉన్న రైతులు నీటి తడులు పెడుతూ కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. మండలంలో రైతులు మొక్కజొన్న సాగుచేశారు. ఇందు కోసం ఒక ఎకరానికి దుక్కి, విత్తనాలు, ఎరువులు, కూలీలకు కలిపి దాదాపుగా రూ.20 వేలు పెట్టుబడి పెట్టారు. వర్షాలు లేక మొక్కజొన్న పంట ఎండిపోవడంతో రైతులు పంటను దున్నేస్తున్నారు. మండల పరిధిలోని పెద్ద గుమ్మడాపురం గ్రామానికి చెందిన బండలింగస్వామి అనే రైతు మూడు ఎకరాల్లో పంటలు సాగుచేశారు. నీరు, వర్షాలు లేక పంట ఎండిపోయింది. దీంతో దాదాపుగా రూ.60 వేలు నష్టం వాటిల్లిందని రైతు అవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి పరిహారం అందేలా చూడాలని రైతు కోరుతున్నారు.



# జింకలపార్కు ఏర్పాటుచేసి రైతుల పంటలను కాపాడాలని



**ఆలూరు రూరల్, జూన్ 28, ప్రభాతవార్త :** జింకలు పార్కు ఏర్పాటుచేసి రైతులు సాగుచేసిన పంటలను కాపాడాలని సిపిఐఎంఎల్ లిబరేషన్ విజ్ఞప్తి చేస్తున్న ఫలితం లేదని సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు బోయమునిస్వామి ఆవేదన వ్యక్తం చేవారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మునిస్వామి మాట్లాడుతూ జింకలు పంటలను నాశనం చేస్తున్నా ఆలూరు అంటేనే పాలకులు సవతిప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. ముందుగానే వచ్చిన అరకొర వర్షాలకు రైతులు వేసుకున్న పంటలకు పెట్టుబడి సాయం క్రింద రూ.20వేలు ఇవ్వాలని డిమాండు చేశారు. అన్నదాతసుఖీభవ రైతు ఖాతాల్లో జమ చేయాలన్నారు. రైతాంగాన్ని కాపాడుకోవాలని కూటమి ప్రభుత్వానికి సూచించారు. తెలుగుదేశంపార్టీ 2014లో అధికారం లోనికి వచ్చిన చంద్రబాబునాయుడు కర్నూలు జిల్లా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవంలో ఆలూరు ప్రాంతానికి జింకలపారు z ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. నేటివరకు జింకల పార్కునిర్మాణానికి దేవరగట్టుదగ్గర 250 ఎకరాల భూమిని సర్వే చేసిఇ అంచనాలు వేసి 53.26కోట్లతో ప్రతిపాదనలు చేశారన్నారు. అటవీశాఖ అధికారులు ఫారెస్టు ప్రాంతానికి 35, 36, 37 బిట్ కస్టర్డ్ మెంట్ 12అడుగుల ఎత్తు కంచె వేయాలని నిర్ణయించారన్నారు. దీనికోసం రూ.29.65కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారన్నారు. పార్కు ఏర్పాటుచేస్తే రూ.14.72 కోట్లు అవుతుందని అప్పట్లో తేల్చారన్నారు. రైతు రాత్రనక, పగలనక వేసిన పంటలకు కాపలాదారులు గా ఉంటూ రాత్రి జాము కాస్తున్నారన్నారు. అయినప్పటికి పంటను జింకలు నాశనం చేస్తున్నాయన్నారు. అందుకోసం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావడం వల్ల మళీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యా రన్నార. ఇప్పటికైనా స్పందించి జింకల పార్కును ఏర్పాటుచేయాలని మునిస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో బోయవందరాజులు, బోయ ఓబులేసు, శివబండయ్య, శేఖర్, సూరి, బోయవీరేష్, బోయరాముడు, తదితరులు పాల్గొన్నారు.

## మూడవ సచివాలయ పరిధిలో స్వచ్ఛభారత్

**పత్తికొండ, జూన్ 28, ప్రభాతవార్త:** పట్టణంలోని మూడవ సచివాలయ పరిధిలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మేజర్ గ్రామ పంచాయితీ పాలకవర్గం నిర్వహించారు. ఈ సంధర్భంగా డిఎల్‌పిఓ వీరభద్రప్ప, ఈవోఆర్డీ నరసింహులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సచివాలయ పరిధిలో పొడిచెత్త, తడిచెత్త వేరువేరుగా మరియు పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. అదే విధంగా దోమల ద్వారా వా ్యపించు వ్యాధులపై అవగాహన కల్పించారు. మలేరియా సభ్యుడు ఆఫీసర్ వెంకటేశ్వర్లు, పి.హెచ్.సి. సూపర్‌వైజర్లు సాయిబాబ, ప్రకాష్, రమేష్, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం



**పత్తికొండ, జూన్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం సన్నబియ్యంతో అంధిస్తూన్నదని సీనియర్ బిజెపి నాయకులలు దండు మల్లి కార్జున, గోవర్ధన్‌ననాయుడు, బాషష్కర్, రామాంజనేయులు, నరసింహుడు మధ్యాహ్న భోజనం పరిశీలించారు. శనివారం స్తానిక జడ్పీ హైస్కూల్ నందు మధ్యాహ్న భోజనం పరిశీలించి అక్కడే భోజనం చేశారు. ప్రభుత్వం అంధిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సధ్వినియోగం చేసుకొని మంచిగా చదివి భవిషత్తులో ఉన్నస్థానం పొందాలన్నారు.

## టీబీ రహిత దేశం కొరకు ప్రతిజ్ఞ

**నందికొట్కూరు, జూన్ 28, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి టీబీ ముక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో పోస్టర్లను శనివారం విడుదల చేశారు. అనంతరం టీబీ రహిత దేశం కింద కృషిచేద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్.శారదబాయి, డాక్టర్.పీటర్, ల్యాబ్ సిబ్బంది ఎస్.చక్రపాణి, నాగర్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పీర్ల పండుగ వేడుకలకు అనుమతులు తప్పనిసరి

**ఆలూరు రూరల్, జూన్ 28, ప్రభాతవార్త** జిల్లా ఎస్పి, పత్తికొండ డిఎస్పి ఉత్తర్వుల మేరకు ఆలూరు సిఐ పర్యవేక్షణలో ఆలూరు మండల పరిధిలోని గ్రామాల్లో పీర్లపండుగ వేడుకలు నిర్వహించేందుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాని ఎస్ఐ మహబుబ్‌బాష సూచించారు. అనుమతి ఇచ్చిన గ్రామాల్లో పీర్లపండుగ జరిగే ప్రాంతాల్లో సిసి కెమెరాలు తప్పనిసరిగా అమర్చుకోవాలన్నారు. అనుమతులు లేకుండ వేడుకలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. మండలంలోని పెద్దహోతూరు, మరకట్టు, కమ్మరచేడు, అంగసకల్ గ్రామాల్లో శనివారం పర్యటించి ప్రజలకు పండుగ నిబంధనలపై అవగాహన కలి ్పంచామన్నారు. ప్రజలు వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకొని పోలీసులకు సహకారాన్ని అందించాలని ఎస్ఐ కోరారు.



## మధ్యాహ్నం నుండే మండల కార్యాలయం అధికారులు జంప్

**పత్తికొండ, జూన్ 28, ప్రభాతవార్త:** మండల అభివృద్ధి కార్యాలయంలో అధికారులు శనివారం మధ్యాహ్నం నుండే జంప్ కావడంపై వివిధ పనులపై వచ్చిన ప్రజలు మండిపడు తున్నారు. నియోజకవర్గం కేంద్రమైన పత్తికొండ ఎంపిడివో కార్యాలయంలో అధికారులు లేక వెలవెల పోతున్నాయి. అధికారులు విధులకు డుమ్మా కొట్టడంతో గ్రామాల అభివృద్ధి శూన్యం వైపు నడుస్తుందని స్తానికులు చర్చించుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు ఏ అధికారి ఎక్కడ పని చేస్తున్నారో అర్థంకాని పరిస్థితిలో పాలన కొనసాగుతుందన్నారు. ఇలాంటి అధికారులు ఉన్నంత కాలం ప్రజలు ఇబ్బందులు పడక తప్పదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కావున ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలి ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి



## పదవతరగతికి అనుమతులు లేని ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**ఆత్మకూరు, జూన్28, ప్రభాతవార్త:** పదవ తరగతికి అనుమతి లేకుండా నడుపుతున్నటువంటి ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు కే.దినేషకుమార్, మండల అధ్యక్షులు సాయి డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ పట్టణంలో ఉన్నటువంటి ప్రవేట్ పాఠశాలలో యూపి స్కూలు అనుమతితో ఉన్న పాఠశాలలో హైస్కూలు పదవ తరగతి నడుపుతున్నారని, పదవ తరగతికి అనుమతి లేకుండా నడుపుతున్నటువంటి ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పదవ తరగతి విద్యార్థులను మోసం చేసి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. రానున్న రోజులో ఇలా చేయడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి న పరిస్థితి ఉంటుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించి విద్యార్థుల పట్ల శ్రద్ద చూపి పదవ తరగతికి అనుమతి ఉన్న స్కూలులో చేర్చాలని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అంజి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**ఆత్మకూరు, జూన్28, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు పౌష్టికాహారంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని టిబి సూపర్ వైజర్ రవికుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో ఎస్ఆర్‌బిసి కాలనీ నందు మానవతా వృధాశ్రమంలో టిబి యూనిట్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా మాట్లాడుతూ వృదాప్యంలో పౌష్టికహారంతో ఆరోగ్యం అన్నారు. 15 రోజుల మించి దగ్గు, జ్వరం, ఆకలి కాకపోవడం, బరువు తగ్గిపోవడం, చాతిలో నొప్పి అలసట వంటి లక్షణాలు కనిపించినప్పుడు క్షయ వ్యాదిగా అనుమానించి గళ్ళ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. 60ఏళ్ల పైబడిన క్షయవ్యాది అనుమానితులకు గళ్ళ పరీక్షలు చేస్తామని అన్నారు. సంపూర్ణ సురక్ష కేంద్రం మేనేజర్ జబిబుల్లా ఎయిడ్స్ లక్షణాలు తీసుకోవాల్సి న జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో మానవత వృధాశ్రమ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయండి

**ఆత్మకూరు, జూన్28, ప్రభాతవార్త:** నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజల పక్షాన నిలిచిన సిపిఐ పార్టీని ప్రజలు ఆదరించి ఆదుకోవాలని జూలై 6వతేదిన జరిగే ఆత్మకూరు మండల, పట్టణ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు రమేష్‌బాబు, తాలుక కార్యదర్శి ప్రతాప్, నాయకులు వెంకట శివుడు అన్నారు. శనివారం మహాసభల జయప్రదం కొరకు పట్టణంలో విరాళాలు సేకరించి ప్రజలకు కరపత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో సిపిఐ విశేష కృషి చేస్తుందన్నారు. ఇంటి పన్నులు తగ్గ ్ంచాలని, ప్రజలకు మంచి త్రాగునీరు, పారిశుద్యం అనేక సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. ఈ మహాసభలు పట్టణంలోని గౌడ్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు చాంద్, లల్లు, షేక్షావలి, చాందుబాష, నాగన్న, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న అక్షరశ్రీ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి

**– బీడీఎస్ఎఫ్ నాయకులు**

**ఆదోనిలీగల్, జూన్28, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని అక్షరశ్రీ కళాశాల యాజమాన్యం అక్రమ ఫీజులు వసూలు చూస్తూ విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తోందని, వెంటనే కళాశాల గుర్తింపును రద్దు చేయాలని బీడీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పి.రమేష్, పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి కె.సోమశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారిణి వసుంధరకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరశ్రీ జూనియర్ కళాశాల యాజమాన్యం ఐఐటీ, జేఈఈ మెయిన్స్, నీట్ పుస్తకాల పేరుతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కళాశాల యాజమాన్యం అనుమతులు లేకపోయినా తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అక్షరాల పేరుతో లక్షల వ్యాపారం చేస్తున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు శివలోకేష్, మహేష్, బీడీఎస్ఎఫ్ నాయకులు సాయి, యెహోను, విజయ్, చంద్ర, సాగర్ పాల్గొన్నారు.



## టిపుల్ఐటికి ఎంపికైన బిసి బాలికల వసతిగృహ విద్యారినీలకు సన్మానం

**– విద్యార్థినీలకు నగదు బహుమతుల అందజేత..**

**– తల్లితండ్రులను సన్మానించిన 1988–89 పదోతరగతి బ్యాచ్ పూర్వపువిద్యార్థులు..**

**వెల్దుర్తి, జూన్28, ప్రభాతవార్త;** వెల్దుర్తి బిసి బాలికల వసతిగృహంలో వసతిగృహ అధికారిణి శైలజ విద్యార్థినీలు ఉన్నతస్థాయికి చేరుకొని విద్యలో రాణించాలని అహర్నిశలు కృషి చేయడం వల్ల ఈ వసతిగృహ విద్యార్థినీలు ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారని హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహనాయుడు అన్నారు.ఈ వసతి గృహ విద్యార్థినీలు స్థానిక జిల్లా ్లపరిషత్ బాలికల పాఠశాలలో చదువుతూ పదోతరగతి పరీక్షల్లో రాణించి ప్రతిభ చూపారు.1988–89 పదోతరగతి బ్యాచ్ పూర్వపువిద్యార్థులు శనివారం బిసి బాలికల వసతిగృహంలో విద్యార్థినీలు తెలుగుసౌమ్య,పి.చాంద్‌బీ,కేపి.సుమలతలకు నగదును బహుమతులుగా అందించి వారి తల్లితండ్రులను శాలువ,పూలమాలలు, జ్ఞాపికతో సన్మానించారు.ముందుగా వసతి గృహ, విద్యార్థినీల అభివృద్ధికి పాటుపడుతున్న వార్డెన్ శైలజను,ట్యూటర్లు హిందీపండిట్ గఫూర్,శ్రీనివాసులును శాలువ, పూలమాలలతో సన్మానించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి హాజరైన గ్రంథాలయాధికారిణి కవితబాయి,వసతిగృహంలో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ పదవీవిరమణ చేసిన సారమ్మను సైతం సత్కరించారు. ఈ కార్యక్రమానికి 2010–11 బ్యాచ్ పదోతరగతి పూర్వపువిద్యార్థులు సైతం కొంత నగదును పదోతరగతిలో రాణించి ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించిన ముగ్గురు విద్యార్థినీలకై విరాళంగా అందించారని హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు వి.యం.హరిసింహనాయుడు అన్నారు. వసతిగృహ అధికారిణి శైలజ,గ్రంథాలయాధికారిణి కవితబాయి,ట్యూటర్లు గఫూర్, శ్రీనివాసులు, పూర్వపువిద్యార్థులు హరిసంహనాయుడు, షేక్షావలి, పెద్దరజాక్, కుమార్, ఖలీల్(జెకె) పాల్గొన్నారు.



## ఆర్.ఎస్.ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**– కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ అధికారిణికి వినతి**

**ఆదోనిలీగల్, జూన్28, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని ఆర్.ఎస్.ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, అమర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కర్నూలు నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పరిపాలన అధికారిణి అరుణకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు రాకున్నా ఆర్.ఎస్.ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కూల్ యాజమాన్యం అడ్మిషన్లు నిర్వహిస్తుందన్నారు. ఈ విషయంపై ఆదోని సబ్‌కలెక్టర్‌కు తెలిపినా చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉన్నతాధికారులు విచారణ చేపట్టి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లేష్, ఆర్యన్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.



## బంటుపల్లిలో ఇరువర్గాలపై కేసు నమోదు

**దేవనకొండ, జూన్28, ప్రభాతవార్త;** మండలంలోని బంటుపల్లి గ్రామంలో ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు సీఐ వంశీనాథ్ శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన ఈడిగ ఈరన్న, అతని తమ్ముడు ఈడిగ వీరాంజనేయులు ఇద్దరూ పొలం విషయంలో గొడవ పడ్డారని, ఇరువురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సీఐ తెలిపారు.

## వ్యవసాయంలో.. డ్రోన్ టెక్నాలజీ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** నష్ట పోయారు కాబట్టి ఇప్పుడు ఆ విధంగా జరగ కుండా చూడాలని సూచించారు. కౌలు రైతులకు 25 వేలు సి సి ఆర్ కార్డులు లక్ష్యంగా ఉందని, లక్ష్యం మేరకు అందరికీ కార్డులు జారీ చేసి, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ, వ్యవసాయ పనిముట్లు, సబ్సిడీ రుణాలు తదితర ప్రయోజనాలన్నీ కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. వ్యవసాయం అంశంపై చర్చలో భాగంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ సి.బెలగల్ మండలంలో సీడ్ పత్తి సాగు అంశంపై వెరిఫై చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు..గత 10 సంవత్సరాలుగా సి.బెలగల్ లో సీడ్ పత్తి సాగు చేస్తున్నామని, అయితే ఇప్పుడు 300 ఎకరాలలో పత్తి విత్తనం వేసిన తరువాత వాటిని తీసివేయాలని కంపెనీ వారు చెబుతున్నారని సి.బెలగల్ మండలం ఎంపీపీ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ స్పందించి వెరిఫై చేసి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో సాగవుతున్న పండ్ల తోటలను పరిశీలించి, రైతులకు తగిన సూచనలు, సలహాలు అందచేయాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక ప్రాంతం అయిన ఓర్వకల్లు లో కొంత మంది పిహెచ్సి లో ఉన్న వైద్యులను రాత్రి సమయంలో ఇబ్బంది పెడుతున్నారని ఓర్వకల్లు జడ్పీటిసి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, అక్కడ పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు కు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీసీహెచ్ఎస్ ను ఆదేశించారు.. మెగా డిఎస్సీ కి సంబంధించిన పరీక్షలు జూలై 2వ తేది నాటికి పూర్తయి, జూలై 15 వ తేది నాటికి ఫలితాలు కూడా వస్తాయన్నారు.. తదనంతరం టీచర్లు భర్తీ అవుతారని, అప్పుడు టీచర్ల ఖాళీకి సంబంధించిన సమస్య ఉండదని కలెక్టర్ సభ్యులకు వివరించారు. నంద్యాల కలెక్టర్ జి.రాజకుమారి గణియా మాట్లాడుతూ జిల్లాలో 3 పొగాకు కంపెనీలతో మాట్లాడి వారితో పొగాకు కొనుగోలు చేయించడం జరిగిందన్నారు.. పెండింగ్ లో ఉన్న పొగాకును కొనుగోలు చేయించి రైతులు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు... రైతులు కచ్చితంగా పొగాకు కంపెనీలతో అవగాహన చేసుకొని, ఆ మేరకు మాత్రమే పొగాకును పండించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఉచితంగా అందజేయాల్సి న మినీ కిట్లకు సంబంధించి వచ్చిన ఆరోపణలపై ఎంక్వయిరీ చేయించామని, మినీ కిట్లను డబ్బులకు అమ్మలేదని విచారణలో తేలిందని నంద్యాల కలెక్టర్ స్పష్టం చేశారు. తల్లికి వందనం కు సంబంధించి తల్లుల ఖాతాలో జమ అయిన డబ్బులను అప్పులకు జమ చేయకుండా బ్యాంకర్లతో సమావేశం నిర్వహించి, ఆదేశాలు జారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, వాల్మీకి సంఘం చైర్మన్ బొజ్జమ్మ, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దోపిడేమో ఎక్కువ.. శిక్షేమో తక్కువ..!


**(మొదటి పేజీ తరువాయి ) :** 2013 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తన అధికారాన్ని కోల్పోయింది. సిద్ధరామయ్య నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నాయకత్వంలో కాంగ్రెస్ మళ్ళీ అధికారంలోకి వచ్చింది కనుక నిర్ణయాత్మక చర్యలను తీసుకుంటుందని ప్రజలు ఆశిస్తున్నారు.రాష్ట్రం ఎంత నష్టపోయింది?201318లో హెచ్.కె. పాటిల్ నేతృత్వంలోని క్యాబినెట్ సబ్‌కమిటీ చేసిన అంచనాలు ప్రకారం, రాష్ట్ర ఖజానాకు రూ. 1.50 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది.ఈ లోకాయుక్త దర్యాప్తు ప్రకారం, 2006 2010 మధ్య 2.98 కోట్ల టన్నుల ఖనిజాన్ని అక్రమంగా ఎగుమతి చేశారు, దీని వలన రాష్ట్ర ఖజానాకు రూ.12,228 కోట్ల నష్టం వాటిల్లింది. కస్టమ్స్ శాఖ గణాంకాల ప్రకారం, ఈ నష్టం రాష్ట్రంలోని 10 ఓడరేవులు, గోవా, ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాల నుండి ఎగుమతి చేయబడింది. 2006 నుండి 2010 వరకు బళ్లారి వెలుపల ఆరు రైల్వే స్టేషన్లు, 14 రైల్వే సైడింగ్‌ల నుండి 200 మిలియన్ టన్నుల అక్రమ ఖనిజాన్ని ఎగుమతి చేసినట్లు సమాచారం.2009 2010 కాలంలో, 20 వేల ట్రక్కులు మరియు రైల్వే వ్యాగన్ల ద్వారా రోజుకు 140 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజం రవాణా చేయబడింది. లోకాయుక్త అంచనా ప్రకారం, మూడు కోట్ల టన్నుల ఖనిజాన్ని అక్రమంగా రవాణా చేయడం, రైల్వేల ద్వారా 35 కోట్ల టన్నుల ఎగుమతి మరియు ఇతర వనరులతో సహా రూ.1.50 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్‌గా కూడా పనిచేసిన హెచ్ కె. పాటిల్, మైనింగ్ అక్రమాలపై ప్రభుత్వానికి వివరణాత్మక నివేదికను సమర్పించారని గుర్తుచేసుకోవచ్చు. మైనింగ్ అక్రమాలకు సంబంధించిన కేసుల్లో 7.6 శాతం మాత్రమే దర్యాప్తు చేయబడ్డాయి. ఇందులో 0.02 శాతం కేసులను మాత్రమే దర్యాప్తు పూర్తి చేశారు. వీటిలో 2 శాతం మంది దోషులుగా నిర్ధారించబడ్డారు మరియు కొంతమంది నేరస్థులకు శిక్ష పడింది. సాంకేతిక కారణాల వల్ల కొంతమంది నిందితులను విడుదల చేశారు, వారి కేసులు పై అప్పీళ్లకు వెళ్లకుండా అక్కడే మగ్గిపోతున్నాయని హెచ్.కె. పాటిల్ ముఖ్యమంత్రికి రాసిన లేఖలో తన నిరాశను వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఏం చేయాలి? క్రిమినల్ లా సవరణ ఆర్డినెన్స్ (క్రిమినల్ లా ఆర్డినెన్స్ 1946) ద్వారా నిందితులు/నేరస్థుల నష్టాలను తిరిగి పొందడానికి మరియు ఆస్తులను జప్తు చేయడానికి రికవరీ కమిషనర్లను వెంటనే నియమించడం. రికవరీ కమిషనర్‌కు అవసరమైన మద్దతు,బలం అందించాలి మరియు సమర్థవంతమైన పునరుద్ధరణకు దృఢ సంకల్పంతో చర్యలు తీసుకోవాలి. కోర్టు విచారణలో ఉన్న కేసుల కంటే పది రెట్లు ఎక్కువ అక్రమ మైనింగ్ కేసులు ఎప్పుడూ దర్యాప్తు చేయబడవు. అటువంటి కేసుల తక్షణ దర్యాప్తు కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలి మరియు పటిష్టమైన పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అక్రమ మైనింగ్ కేసుల్లో నేరపూరిత ఉద్దేశ్య కేసులను విచారించడానికి వెంటనే ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేయాలి.సాంకేతిక మరియు చట్టపరమైన బలహీనతలు, వ్యవస్థ సౌలభ్యం లాంటి ప్రయోజనలనూ ఉపయోగించుకునీ వ్యక్తి శిక్ష నుండి తప్పించుకోవచ్చు. కానీ చట్టవిరుద్ధంగా సంపాదించిన సంపదను రాష్ట్రానికి తీసుకురాకపోతే, అది వ్యవస్థను అపహాస్యం చేయడమే అవుతుందని వారు నిరాశ వ్యక్తం చేశారు.

## చదువు చారెడు..పుస్తకాలు మూరెడు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** తల్లిదండ్రులు ఆలోచించడం లేదు. ఎస్.పాల్ చేసిన సిఫారసులు అమలు కావడం లేదు. విద్యాసంవత్సరం ఆరంభంలో పుస్తకాల బరువుపై చర్చ సాగుతుంది. విద్యార్థిసంఘాలు ఆందోళన చేయడం షరామాములే. అయితే విద్యాశాఖ అధికారులు చిత్తశుద్దితో సిఫారసులు అమలుచేస్తే విద్యార్థులకు పుస్తకాల బరువుతో పాటు వారిలో మానసిక ఆందోళన తగ్గుతుంది. తల్లిదండ్రులు ఏమి చేయాలి?విద్యార్థుల తల్లిదండ్రులు సూచనలు పాటిస్తే ఏ పుస్తకాలు తీసుకువెళ్లాలి. బ్యాగు బరువు ఎంతవరకు ఉండాలో చూడాలి. ఒకటి నుంచి ఐదవతరగతి విద్యార్థుల బ్యాగు బరువు రెండు నుంచి ఐదుకిలోలు ఉండేలా చూడాలి. ఐదునుంచి పదవతరగతి విద్యార్థుల బ్యాగు వరకు ఏడు కిలోల బరువు ఉండాలి. సాధ్యమైనంత వరకు పుస్తకాల బరువు ఎక్కువగా ఉండకుండ చూడాలి. బ్యాగులు తక్కువ బరువు ఉన్నవి కొనుగోలు చేయడం వల్ల బరువు తగ్గించవచ్చు.నిబంధనలు బేఖాతరు:విద్యార్థుల పుస్తకాల బరువు ఎంత ఉండాలి?ఎలాంటి విద్యను అందించాలి?విద్యావిదానం అమలు గురించి కమిటీ చేసిన సిఫారసులు బుట్టదాఖలు అవుతున్నాయి. ఆలూరు మండలంంలో ఏ విద్యాసంస్థ కూడ సిఫారసులను పరిగణలోనికి తీసుకున్న పాపాన పోలేదు. విద్యాశాఖ అధికారులకు కూడ ఉదాసీనంగా వ్యవహరిస్తూ విద్యార్థులకు శాపంగా మారారని ఆరోపణలున్నాయి. దేశంలలోనే విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో కేంద్రప్రభుత్వం 1995లొ యుజిసి మాజీ చైర్మన్ ఎస్.పాల్ సిఫారసు కమిటీని నియమించింది. దేశంలోనే విద్యావ్యవస్థలో అధ్యయనం చేసి కేంద్రానికి పలు సిఫారసులు చేశారు. కేంద్రం ఖచ్చితంగా ఆమోదం చేయాలని రాష్ట్రాలకు సూచించింది. 2005నుంచి విద్యాహక్కు చట్టం ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది. ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులు రెండు నుంచి మూడుడ కిలోలవరకు, ఐదునుంచి పదవతరగతివరకు ఏడు కిలోల బరువు ఉండాలని సూచించింది. విద్యార్థిని యాత్రులుగా చూడరాదని స్పష్టం చేసింది. ఏ ప్రభుత్వం కూడ ఆచరణలో అమలు చేయడం లేదు. విద్యాశాఖ అధికారులు సైతం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వంలో ఇది సాధ్యమవుతుందో లేదో వేచి చూడాలి.

## వక్ఫ్ సవరణ చట్టం రద్దు బహిరంగసభను జయప్రదం చేయాలి

**ఆళ్లగడ్డ, జూన్ 28, ప్రభాతవార్తః** వక్ఫ్ సవరణ 2025 చట్టం రద్దు బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆల్ ఖైర్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అబ్దుల్ మాజిద్ పేర్కొన్నారు. శనివారం ఆళ్లగడ్డ పట్టణంలో గౌసియా మస్జిద్ నందు అల్ ఇండియా పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు ఆళ్లగడ్డ జేఏసి కన్వీనర్ బీరువాళ్ళ బాషా ఆద్వర్యంలో కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పట్టణ పుర ప్రముఖులు వక్ఫ్ బోర్డు సవరణ చట్టంపై చర్చావేదిక కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వక్ ్తలు వక్ఫ్ సవరణ చట్టం వల్ల ముస్లీం సమాజానికి జరిగే నష్టాన్ని వివరించారు. అనంతరం నాయకులంతా కలిసి కరపత్రాలను, గోడ పత్రాలను అవిష్కరించారు. అఖిల భారత రజక సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు అమడాల రమణ, హ్యూమన్ రైట్స్ మూమెంట్ జస్టిస్ నాయకులు, ప్రముఖ న్యాయవాది హాజీ గౌస్, ఆళ్లగడ్డ పుర ప్రముఖులు నూర్ బాషా, ఎలక్ట్రిషియన్ బాజాన్, సంఘాల నాయకులు, అవాస్ కమిటీ సభ్యులు ఇసా ్మయిల్ బేగ్, మసీదుల ఆయిల్ బషీర్ బాబా సభ్యులు పాల్గొన్నారు.



## మానపాటిశ్రీనివాస్‌గౌడ కు కాంగ్రెస్ పార్టీతో సంభంధం లేదు

**నందికొట్కూరు, జూన్ 28, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరుతున్నట్లుగా ప్రకటించిన మానపాటి శ్రీనివాసగౌడకు కాంగ్రెస్సు పార్టీకి ఎలాంటి సంభంధం లేదని నందికొట్కూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తేనె నాగరాజు తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు పిసిసి అధ్యక్షురాలుగా షర్మిల పదవి భాధ్యలు చేపట్టి నూతన కమిటీని సంవత్సరం క్రితం ప్రకటించిందని నేటికి ఆకమిటీనే నంద్యాల జిల్లాలో కొనసాగుతున్నదని, ఎలాంటి పదవిలేని మానపాటి శ్రీనివాసగౌడ కాంగ్రెస్ అని చెప్పుకోవడం ప్రజలను తప్పుదారి పట్టించడమేనని ఆయన తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణను చూచి ఓర్వలేక కొంత మంది ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని షర్మిల నేతృత్వంలో జిల్లాలో పార్టీ బలపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగాల్లో మూడు శాతం క్రీడా కోటాలో అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వం

## – కృతజ్ఞతలు తెలిపిన జిల్లా పారాస్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు



**నంద్యాల, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ ఉదో ్యగాల్లో క్రీడాకారుల కోసం నిర్దేశించిన మూడు శాతం కోటాలో దివ్యాంగ క్రీడాకారులకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఒనెం.4ను జారీచేయడం దివ్యాంగులకు ఒక వరమని రాష్ట్ర న్యాయ, మైనార్టీసంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా జిఒ జారీ చేసిన కూటమి ప్రభుత్వానికి, ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. జిఒపై దివ్యాంగ క్రీడాకారుల్లో అవగాహన పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్రగ్రంథాలయసంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్రపారా స్పోర్ట్స్ కార్యదర్శి రామస్వామి నిర్వహణలో శ్రీకాకులం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభించిన చైతన్యరథయాత్ర శనివారం నంద్యాలకు చేరుకున్న సందర్భంగా నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమసంఘం, నంద్యాల జిల్లా పారాస్పోర్ట్స్ అసోసియేసన్ ఆధ్వర్యంలో రాష్ట్రన్యాయ, మైనార్టీ సంక్షేమశాఖమంత్రి ఎన్ఎండి.ఫరూక్ క్యాంపు కార్యాలయం వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి.ఫరూక్ దివ్యాంగుల సంక్షేమసంఘం, పారాస్పోర్ట్స్ సంఘం అధ్యలు డా.గు ర్రాలరవిక్రిష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వెదుర్లరామచంద్రారావు, ఎవిఆర్.ప్రసాద్, జిల్లా దివ్యాంగుల సంక్షేమసంఘం అధ్యక్షులు, యాత్ర నిర్వాహకులు, రాష్ట్రపారా స్పోర్ట్స్ కార్యదర్శి రామస్వామి, జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం కార్యదర్శి ఎంపివి.రమణయ్యలతో కలిసి పారా స్పోర్ట్స్ చైతన్యయాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ దివ్యాంగ క్రీడాకారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆత్మవిశ్వాసంతో క్రీడలు నేర్చుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానికంగా దివ్యాంగులకు ఇల్లులేని వారికి ఇంటిస్థలం కేటాయించి ఇల్లు కట్టించడంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్యాంసుందర్‌లాల్, మాజీ కౌన్సిలర్ కొండారెడ్డి, చలంబాబు, పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ విక్రయిస్తే కఠినచర్యలు

**చాగలమర్రి, జూన్ 28, ప్రభాతవార్త :**



పట్టణంలో ప్లాస్టిక్ విక్రయాలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ ఇఒ తెహరాహుస్సేన్ హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్లాస్టిక్‌పై నిషేధం చేసినందున దుకాణదారులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ప్రజలు దుకాణాలకు వెళ్లేటప్పుడు వారి సొంత ప్లాస్టిక్ రహిత సంచులను తీసుకుని వెళ్లాలన్నారు. అక్టోబర్ 2 గాంధీజయంతి నాటి కల్లా పూర్తిగా ప్లాస్టిక్ వినియోగం నిషేధించి ప్లాస్టిక్ రహిత మేజర్ గ్రామపంచాయతీగా తీర్చి దిద్దుతామన్నారు. మెయిన్‌బజార్ల వెంట కసువుకుప్పలు, రోడ్లమీద వేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పంచాయతీ పరిధిలో అక్కడక్కడ మురికికాలువలు చెత్తతో పూడుకుని ఉన్నాయని, త్వరలో తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండ చేస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

# మన కార్యాలయం మన బాధ్యత

**నందవరం, జూన్ 28, ప్రభాతవార్త:**



మండల రెవిన్యూ అధికారి కే శ్రీనివాసులు, డిప్యూటి తహశీల్దార్ శశిశేఖర్ స్వామి ఆదేశాల మేరకు కార్యాలయం చుట్టు స్థానిక మండల వీఆర్ఏలు కలిసి శనివారం మన కార్యాలయం మన బాధ్యత అంటూ కార్యాలయం చుట్టు శుభ్రత నిర్వహించారు. ఈసందర్భంగా విఆర్ఏ కోదండస్వామి మాట్లాడుతూ వర్షాకాలం కావడంలో స్థానిక మండల రెవిన్యూ కార్యాలయం చుట్టు అనేక రకాలైన కలుపు మొక్కలు మొలకెత్తాయి. ఈకలుపు మొక్కల కారణంగా అనేక పురుగులు, దోమలు, విషవాయువులు ఏర్పడుతున్నాయి. అందుకు స్థానిక విఆర్ఏలు కలిసి మన ఇంటిని మన దేవాలయాన్ని ఏవిధంగా శుభ్రంగా ఉంచుతాము మన కార్యాలయం కూడ మన బాధ్యత అని కలుపు మొక్కలను అందరు కలిసి తీసివేశామన్నారు. ఈకార్యాలయాన్ని ఆదర్శంగా తీసుకొని మండలంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క ప్రభుత్వ కార్యాలయం ఇలా శుభ్రంగా ఉంచుకుంటే పనినిమిత్తం వస్తున్నటువంటి ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ఈకార్యక్రమంలో ముగతి రఘు, కైరవాడి భాస్కర్, నందవరం మునిస్వామి, తిమ్మప్ప, గంగవరం నాగప్ప, సుశీలమ్మ, హాలహర్వి, గురుమాదవ్, కరుణ, వెంకట్రాముడు, శివరాజు, పెద్దకొత్తిలి, ఈరన్న, మిట్ట సోమాపురం ఏ రాజు, నాగలదిన్నె రామన్న, గురజాల క్యాసారం, పులిచింత నరసింహులు, కనకవీడు లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటిసి సహకారంతో దళిత స్మశాన వాటికకు మట్టిరోడ్డు

**పాములపాడు రూరల్, జూన్ 28, ప్రభాతవార్త:**



పాములపాడు మండలం తుమ్మలూరు గ్రామంలో దళితుల స్మశాన వాటికకు జడ్పీటిసి జ్యోతి రామలింగేశ్వం రెడ్డి సహకారంతో మట్టిరోడ్డు వేసినట్లు సర ్పంచ్ వరప్రసాద్‌రావు తెలిపారు. ఆయన మాట్లా డుతూ ఎస్సీ స్మశాన వాటికక రోడ్డు లేక దళితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు రామలింగేశ్వర్‌రెడ్డికి దృష్టికి తీసుకుపోగా ఆయన ఎంపీపీతో మాట్లాడి తక్షణమే లక్ష రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. మట్టిరోడ్డు వేసి స్మశానవాటికి వెళ్లెందుకు ఇబ్బందులు లేకుండా సౌకర్యం కల్పించినట్లు సర్పంచ్ వరప్రసాద్ తెలిపారు. రామలింగేశ్వర్‌రెడ్డికి సర్పంచ్, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# నీటి తొట్టెను నిర్మించారు... నీటిని నింపడం మరిచారు..

**నంద్యాల టెక్కె, 28 జూన్, ప్రభాతవార్త:**



నంద్యాల మండలంలోని మిట్నాల గ్రామంలో పశువుల దాహార్తిని తీర్చడం కోసం నీటి తొట్టెను నిర్మించారు గాని కానీ అందులో నీటిని నింపడం మరిచారు. వేసవి కాలం ముగుస్తోంది కదా నీటిని నింపాల్సిన అవసరం ఉండదులే... ఎలాగు వర్షకాలం ప్రారంభమైంది వర్షంనీటితో నింపవచ్చులే అనుకున్నారేమో. గ్రామ శివారులో పల్లె పండుగ నిధులతో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) కింద పశువుల నీటి తొట్టెను నిర్మించారు. ఈ నీటి తొట్టెను నిర్మించి నెలరోజులపైగా అయినప్పటికి నీటిని నింపిన దాఖలాలైతే కనపడడం లేదు. కనీసం నీటిని నింపడానికి పైప్‌లైన్ కనెక్షన్ కూడా ఇవ్వనట్లు స్పష్టంగా కనపడుతోంది. ఇప్పటికైనా పశువుల నీటితొట్టెలో నీటిని నింపడానికి ఏర్పాటు చేసి నీటిని నింపి పశువుల దాహార్తిని తీర్చాలని పశువుల యజమానులు, పశు పోషకులు కోరుతున్నారు. సచివాలయాల్లో ఖాళీగా కుర్చీలు: నంద్యాల మండల పరిధిలోని గ్రామాల్లోని సచివాలయాల్లో సిబ్బంది లేక చాలా వరకు ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఖాళీ కుర్చీల గురించి వాకబు చేయగా బదిలీల ప్రక్రియ ఉండడంతో సిబ ్బంది ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లడంతో ఒకరో ఇద్దరు మాత్రమే విధులకు హాజరయ్యారు. సిబ్బంది లేకపోవడంతో ఖాళీగా కుర్చీలు ఉండడంతో పనుల నిమిత్తం సచివాలయాలకు వచ్చిన ప్రజలు వెనుతిరిగి వెళ్లిపోయారు.

# పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలి

## – ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు

**పాములపాడు రూరల్, జూన్ 28, ప్రభాతవార్త:**



గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు నాగరాజు, ఎంపీడిఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా సీజనల్ వ్యాధులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఎంపీడిఓను కోరారు. తాగునీటి ట్యాంకులను టైం టు టైం శుభ్రం చేయాలని అలాగే గ్రామాల్లో ప్రజలు దోమల బారిన పడకుండా, మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# సహకార సొసైటి చైర్మన్‌గా గోపాల్ ఎంపిక

**నందవరం, జూన్ 28, ప్రభాతవార్త:**



నందవరం మండలం సహకార సొసైటి చైర్మన్‌గా ధర్మాపురం గోపాల్ ఎంపిక చేయబడ్డారు. శనివారం నామినెటెడ్ పోస్టుల్లో భాగంగా నన్ను ఎన్నుకున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా గోపాల్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో నందవరం మండలంలో అనేక అవమానాలు, ఇబ్బందులకు గురిచేసిన ఎలాంటి సమస్యలకు తావు ఇవ్వకుండా పార్టీ గెలుపుకోసం కృషిచేసినందుకు ఎమ్మెల్యే తమ యొక్క కష్టాన్ని గుర్తించి ఈ పదవిని నాకు ఇవ్వడం జరిగిందన్నారు. నందవరం మండలంలో ఉన్నటువంటి తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు నాయొక్క ప్రత్యేక అభివందనములు అని ఆయన అన్నారు.

# ఆశా పోస్టులకు ధరఖాస్తు చేసుకోవాలి

**కొత్తపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**

కొత్తపల్లె మండలం ఎర్రమఠం గ్రామపంచాయితీ పరిధిలో ఆశా కార్యకర్తల ఉద్యోగ భర్తీల కోసం ధరఖాస్తు చేసుకోవాలని ఎర్రమఠం వైద్యాధికారి జబ్బీర్ తెలిపారు. ఈసందర ్భంగా ఆయన మాటా ్లడుతూ జిల్లా వైద్యఆరోగ్యశాఖలో ఆశా కార్యకర్తల ఉద్యోగాల భర్తీకోసం ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఎర్రమఠం ప్రభుత్వ వైద్యశాల పరిధిలో ఉన్న జనాల గూడెం గ్రామంలో ఒక ఆశా వర్కర్ పోస్టు ఖాళీగా ఉంది. అసక్తిగల అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ధరఖాస్తు చేసుకునే వారు ఆ గ్రామానికి చెందిన వారై ఉండాలని, నిర్ణిత ధరఖాస్తు నమూనాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచారన్నారు. ధరఖాస్తులను వచ్చేనెల 2వ తారీఖు సాయంత్రం లోపు ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అందజేయాలన్నారు.

# ప్రతి గ్రామంలో దండోరా జెండా ఎగురడమే మన ప్రధాన అజెండా


**హులగుంద, జూన్ 28, ప్రభాతవార్త :**



ప్రతి గ్రామంలో దండోరా జెండా ఎగురడమే మన ప్రధాన అజెండా అని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కంచప్ప అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ఎల్లార్తి, నెరనికి, కోగిలతోట గ్రామాలలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో దండోరా జెండా ఎగురడమే మన ప్రధాన అజెండా అని వారు తెలియజేశారు ఆలూరు నియోజక వర్గం కో కన్వీనర్ మల్లికార్జున మరియు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు దేవప్ప మాట్లాడుతూ మహాజన నేత ఉద్యమాల పులిబిడ్డ మాన్యశ్రీ మందకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం సుధీర్ఘ పోరాటం అనంతరం విజయం సాధించామని, సామజిక సేవలు చేసిన ఘనత మంద కృష్ణ మాదిగ ఉందన్నారు. ఆరోగ్య శ్రీ వృద్ధులు వితంతువుల, వికాలాంగుల పెన్షన్ పెంపు విషయం లో కృషి చేశారాన్నారు. మందకృష్ణ మాదిగ సేవలు గుర్తించి భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారం పద్మశ్రీ అవార్డు ఇవ్వడం జరిగింది అన్నారుఅన్న ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మరియు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా జులై 7న మాది దండోరా జెండాను ఆవిష్కరించాలని తెలియజేయడం జరిగింది. ఈ గ్రామాలలో నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాగరకన్వీ వెంకటేష్, కల్లప్ప, తిమ్మప్ప, దేవప్ప, పల్లి ఈరన్న, మృతుంజయ, అంబన్న, దేవేంద్ర, శేషాద్రి, గోవర్ధన్, బసవ, చెన్నప్ప, చంద్ర, ఎమ్మార్పీఎస్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బిఎస్సి నర్సింగ్ కాలేజీ నందు మెస్ నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

**కర్నూల్ హాస్పిటల్, జూన్ 28, ప్రభాతవార్త :**



ప్రభుత్వ బిఎస్సి నర్సింగ్ కాలేజీ కర్నూలు నందు నిర్వహించేందుకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించామని ఇన్చార్జి ప్రిన్సిపల్ శనివారం పత్రికా ముఖంగా తెలియజేశారు గతంలో మేస్ నిర్వాహకుల సమయం ముగిసినందున నూతన టెండర్ల ప్రక్రియను ప్రారంభించామని ఇది పూర్తిగా విద్యార్థుల కొరకు విద్యార్థుల ద్వారానే చెల్లించబడతాయని ప్రభుత్వం ద్వారా ఎటువంటి చెల్లింపులు ఉండవని తెలియజేశారు ఇందులో విద్యార్థులకు పూటలా స్నాక్స్ తో భోజనము టిఫిను రాత్రి భోజనము ఈవినింగ్ స్నాక్స్ టీ కాఫీ రాగి జావా అలాగే ప్రత్యేక రోజులైనా ఇండిపెండెన్స్ డే దీపావళి దసరా ఇలాంటి సందర్భాలలో ప్రత్యేక భోజనాలకు సంబంధించి నిర్వహణ ఉంటుంది అని ప్రస్తుతము 282 మంది విద్యార్థులు కు 370 సీనియర్లతో కలిపి సంబంధించి నియమ నిబంధనలకు లోబడి తీసుకునేవారు గతంలో మెస్ హోటల్ ఇతరాత్ర కుకింగ్ లలో అనుభవం ఉన్నవారే ఉండాలి అని వారికి ఫుడ్ అని నాణ్యతలో ఎటువంటి లోపం వచ్చిన మూడు పర్యాయాలు హెచ్చరించిన తర్వాత వారిని బేషరత్తుగా టెండర్ నుండి తొలగించి మరొకసారి టెండర్లకు ఆహ్వానించి నిర్వహిస్తామని ఎవరు తక్కువగా బిడ్ వేస్తే వారికే చెందుతాయని ఇది పూర్తిగా సీల్డ్ టెండర్ ప్రక్రియ ద్వారానే జరుగుతుందని దీనికి చివరి తేదీగా ఐదవ తారీకు శనివారం ఐదు గంటల లోపు వచ్చిన అప్లికేషన్లను అందరి సమక్షంలో ఓపెన్ చేసి టెండర్ను ప్రకటిస్తామని ఇది ఒక సంవత్సర కాలం పాటు ఉంటుంది అని నాణ్యతల ఏమాత్రం లోపం లేకుండా నిర్వహించిన వారికే ఇది చెందుతుంది అని తెలియజేశారు ఈ సమావేశంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ లెక్చరర్లు సీనియర్ అసిస్టెంట్ సూపరెంట్ పాల్గొన్నారు

# పెద్దకడబూరు సింగల్ విండో చైర్మన్ గా మీసేవ ఆంజనేయులు..!

## : చిన్న తుంబలం సింగల్ విండో చైర్మన్ గా కందనాతి నరసప్ప.. : సభ్యులుగా ఎంజి నరసన్న బోయ రంగస్వామి సంజీవయ్య చంద్రశేఖర్ లు ఎన్నిక ..

**పెద్దకడబూరు, జూన్ 28, ప్రభాతవార్త :**



పెద్దకదరుబూరు సింగల్ విండో సొసైటీ చైర్మన్ గా పెద్దకడబూరు గ్రామానికి చెందిన మీసేవ ఆంజనేయులు ఎన్నికయ్యారు సొసైటీ సభ్యులుగా చిన్నకడబూరు గ్రామానికి చెందిన ఎంజి నరసన్న పెద్దకడబూరు గ్రామానికి చెందిన బోయ రంగస్వామిలు ఎన్నికయ్యారు. అలాగే మండల పరిధిలో చిన్న తుంబలం గ్రామ సొసైటీ చైర్మన్ కందనాతి నరసప్ప ఎన్నికగా సొసైటీ మెంబర్స్‌గా బి. సంజీవయ్య, పి. చంద్రశేఖర్ లు ఎన్నికయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసింది. సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన మీసేవ ఆంజనేయులు సొసైటీ మెంబెర్స్ గా ఎన్నికైన ఎంజి నరసన్న బోయ రంగస్వాములను టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మండల అధ్యక్షులు బసలదొడ్డి ఈరన్న తదర టిడిపి నాయకులు కార్యకర్తలు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ లో కష్టపడిన వారికి పదవులుదక్కయన్నారు. త్రీ మెన్ కమిటీ ఆధ్వర్యంలో సొసైటీలను అభివృద్ధి పథంలో నడపాలని వారు కోరారు గతంలో సొసైటీలకు ఎన్నికలు జరిగేవి కూటమి ప్రభుత్వము. అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర సహకార పరపతి సంఘం వ్యవస్థలో మార్పులు చేసి త్రీ మెన్ కమిటీలు ఏర్పాటుచేసి చైర్మన్ ,ఇద్దరు మెంబర్లు ను నేను నియమించడం పట్ల టిడిపి నాయకులు కార్యకర్తలు హర్ష వ్యక్తం చేశారు.

# సిసి రోడ్లు వెయ్యాలి మరియు మురుగు నీరుకు పోవడానికి కాలువలు నిర్మించాలి

## : భారత కమ్యూనిస్టు పార్టీ కర్నూలు నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు

**కర్నూలు, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి :**



భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ కాలనీలో పర్యటన జరిగింది. అందులో భాగంగాన్నే దభోళం శ్రీనివాసరావు ఏరియా సమస్యలు చూసి ఈ విధంగా అన్నారు. కర్నూలు నగరమునకు సుమారు రెండు కిలోమీటర్ల మాత్రమే ఉంది. ఇక్కడ సుమారు 200 కుటుంబాలు నివసిస్తున్నారని ఇక్కడ నిలుస్తున్న వారందరూ కడు పేదవారు వీరిలో ఎస్సీ వారు ఎక్కువ ఉన్నారు. వీరందరూ ప్రజలు ఇంటి నిర్మించేటప్పుడు వీరు పునాదులు తీయడం గోడ కట్టడం స్లాబులు వేయడం సున్నం కొట్టడం ప్లంబింగ్ ట్రాక్టర్లకు డ్రైవర్గా పోయి మరియు మొదలగు పనులు చేసుకుంటూ కుటుంబాలు పోషించుకుంటున్నారు. వీరు నివసిస్తున్న అంబేద్కర్ నగర్ కాలనీ లో మురుగునీరు సరిగా పోవడం లేదు మరియు రోడ్డు కూడా సరిగా లేదు. ఈ మురుగు నీరు అంతా కొన్ని సందర్భాలలో మీరు వేసుకున్న కొట్టం లోకి ( ఇంటిలోకి) చేరడానికి కారణం అవుతుందని వర్షం వచ్చినప్పుడైతే మరీ చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. నిలిచి ఉన్న నీరుతో అక్కడ వీరు పడుతున్న ఇబ్బందులు చెప్పలేనివి అని కొన్ని సందర్భాలలో త్రాగునీరు కూడా కలుషితం అవుతున్నయి అని మరియు వర్షం వచ్చినప్పుడైతే నీరు ఎక్కువయి ఆ నీటిలో విషపూరితమైన సర్పాలు పురుగులు క్రిమి కీటకాలు వారు ఉన్న ఇంటిలోకి రావడం జరుగుతుందని మరియు ఈ మురుగునీరు నిలవడం వలన ఇక్కడ దోమలు ఈగలు చేరి ఈ పేద ప్రజలకు మలేరియా డెంగు చర్మ వ్యాధులు రావడానికి కారణం అవుతుందని మరియు వర్షం వచ్చినప్పుడు ఈ మార్గం గుండా నడవడానికి కూడా వీలు కాదు కొన్ని సందర్భాల్లో ఆటోలు కూడా పోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. కనుక మీరు దయవుంచి దయచేసి మురుగునీరు పోవడానికి కాలువలు ఇక్కడ నివసించే ప్రజలు తిరగడానికి పనుల నిమిత్తం ఎక్కడికన్నా పనికి గాని ఆసుపత్రికి గాని స్కూలుకు గాని పెళ్లిళ్ల పేరంటాలు వివిధ పనులకు పోవడానికి రావటానికి రోడ్లు సరిగా లేవు కనుక సిసి రోడ్లు వెయ్యాలని మరియు త్రాగడానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీ లచ్చమ్మ లీ తిమ్మప్ప పద్మావతి యశోద అరుణమ్మ భాగ్యమ్మ కస్తూరి శిరీష మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేకుండా వైద్యం చేస్తున్న ఎం హెచ్ హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలి

**కర్నూల్ హాస్పిటల్, జూన్ 28, ప్రభాతవార్త:**



ప్రభుత్వం అనుమతులు లేకుండానే వైద్యం చేస్తున్న ఎం హెచ్ హాస్పిటల్ హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ఏవో అరుణ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న మాట్లాడుతూ కర్నూల్ నగరం నాటి బోర్డులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతి లేకుండా గత కొద్ది సంవత్సరాలుగా ఇన్ కామ్ టాక్స్ ఆఫీస్ సర్కిల్ నందు ఎం హెచ్ హాస్పిటల్ పేరుతో వైద్యం చేయడమే కాకుండా వైద్య పరీక్షలు నిర్వహించడానికి ల్యాబ్ ను ఏర్పాటు చేసుకొని వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఆపరేషన్ల సైతం నిర్వహిస్తా ఉంటే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల పర్యవేక్షణ, పని విధానం ఏ విధంగా ఉందో అర్థమవుతుందని వారు మండిపడ్డారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఇలా అనుమతులేని హాస్పిటల్ కనిపించవా ? అని వారు ప్రశ్నించారు కర్నూల్ నగరంలోనే ఈ విధంగా జరుగుతా ఉంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులకు నిర్లక్ష్యం వల్ల చాలా ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా అవసరం ఉన్నా లేకున్నా సర్జరీలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్లక్ష్యం విడనాడి ఇలా ప్రభుత్వ అనుమతి లేని హాస్పటలను సీజ్ చేయడమే కాకుండా వాటిని నిర్వహిస్తున్న యాజమాన్యాల క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి ఇలాంటి అనుమతులేని హాస్పిటల్లో నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలని వారి డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో ఏఐవైఎఫ్ గా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యం పైన సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు , నగర నాయకులు కాశి తదితరులు పాల్గొన్నారు.

# మొహరం పండుగ ప్రశాంతంగా జరుపుకొండి

## : పశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు : గ్రామాల ప్రజలకు ఎస్సై సూచనలు సలహాలు

**చిప్పగిరి, జూన్, 28, ప్రభాతవార్త :**




మండలంలో మొహరం పండుగను ఒకరికొకరు కలిసిమెలిసి సోదరుభావంతో ప్రశాంతంగా జరుపుకోవాలని చిప్పగిరి ఎస్సై ఏపీ శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఆ గ్రామాల ప్రజలుతో చిప్పగిరి పోలీస్ స్టేషన్లో ఎస్సై సమావేశం నిర్వహించారు. అల్లరి మూకలు ఆటలు సాగకుండా ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు. పీర్ల పండుగ, (మొహరం వేడుకలలో) గొడవలు చేస్తే తాటాతీస్తానని హెచ్చరించారు. గ్రామాల్లో పండుగ జరుపుకునే సమయంలో పార్టీలను మధ్యలోకి తీసుకోకుండా పండుగ వాతావరణం లో మాత్రమే ప్రతి ఒక్కరు ఐకమత్యంతో కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు. పండుగ రోజున నీది నా పార్టీ నాది నీ పార్టీ, గొడవలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పు అన్నారు. అయా గ్రామాల్లో పండుగ జరుపుకునేందుకు డిఎస్పి పేరు మీద చలానా తీసి పెద్ద మనసులు సంతకాలు చేసి పోలీస్ స్టేషన్లో చాలానా కాగితం ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ నిబంధనల మేరకే మొహరం పండుగ జరుపుకోవాలి అన్నారు. గ్రామంలో మట్కా పేకాట కర్ణాటక మద్యం, లిక్కర్ అమ్మితే చర్యలు ముమ్మరంగా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు సుబ్రహ్మణ్యం, ఖాదర్బాషా, భాస్కర్, నెల్లూరప్ప, శంకర్, తో పాటు తదితర పోలీసులు, ఆయా గ్రామాల ప్రజలు, సర్పంచులు పాల్గొన్నారు.

# రక్త దానం చేయండి ప్రాణదాతలు అవ్వండి

## : ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జు

**హోళగుంద, జూన్, 28, ప్రభాతవార్త:**



రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండనిఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జు ఆన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని పట్టణంలో పెద్ద హోతుర్ కు చెందిన వ్యక్తికి అనారోగ్యం కారణంగా అత్యవసరంగా రక్తం కావాలి అంటే ఆదోని బ్లడ్ బ్యాంక్ నందు 9వ సారి రక్త దానం చేయడం జరిగిందన్నారు యువకులు రక్త దానం చేయడానికి ముందుకు రావాలని రక్త దానం చేయడం వల్ల మరింత ఆరోగ్యంగా ఉంటామని ఇలా నేను 9వ సారి రక్త దానం చేయడం అని ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లికార్జున అన్నారు.

# 30న శ్రీ వెంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవం

## – బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసిన జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం



**గడివేముల, జూన్28, ప్రభాతవార్త;**



గడివేముల మండలంలోని బిలకలగూడూరు గ్రామ సమీపంలో జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్మించబడిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 30వ తేదీ సోమవారంనాడు వార్షిక బ్రహ్మోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిందాల్ యాజమాన్యం శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. సోమవారం ఉదయం 8 గంటలకు వీధి ఉత్సవం, 10 గంటలకు అంకురార్పణం, ధ్వజారోహణం, 11;30 గంటలకు అభిషేకం, మధ్యాహ్నం 2;30 గంటలకు కళ్యాణ మహోత్సవం, సాయంత్రం 4;30 గంటలకు శాంతిహోమం, 6;30 గంటలకు వీధి ఉత్సవం, రాత్రి 8 గంటలకు పూర్ణాహుతి వేద ఆశీర్వచనం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తాదులు విరివిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని జిందాల్ యాజమాన్యం తెలిపారు.

# పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికే గుర్తింపు

## – కౌతాళం సొసైటీ సహకార బ్యాంకు చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు



**కౌతాళం, జూన్28, ప్రభాతవార్త;**

పార్టీ కోసం పనిచేసే వారికి, కష్టపడి పనిచేసే వారికి పదవులు దక్కుతాయని, తగిన గుర్తింపు లభిస్తుందని కౌతాళం సొసైటీ సహకార బ్యాంకు చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు పేర్కొన్నారు. కౌతాళం సొసైటీ సహకార బ్యాంకు చైర్మన్‌గా అల్లూరి వెంకటపతిరాజు, మెంబర్‌గా కురువ వీరేష్, నబిసాబ్, బదినేహాల్ సొసైటీ సహకార బ్యాంకు చైర్మన్‌గా బోయ మారెప్ప, మెంబర్‌గా తోవి సోమనాథ్, బదినేహాల్ బోయ నరసింహలను నియమిస్తూ కూటమి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. ఈ మేరకు టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం సా ్థనిక కార్యాలయంలో పదవులు పొందిన వారిని సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. పదవులు పొందిన వారు టీడీపీ మండల అధ్యక్షులు చూడి ఉలిగయ్య, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రైతులకు అందుబాటులో ఉండి సహకార సంఘం సేవలు అందిస్తామన్నారు.

# పల్లకి మోసిన వారికి పదవులు రావా..?

## – టీడీపీ పార్టీ అధిష్టానం ఏ వర్గాన్ని ఆదరిస్తుంది – టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో చర్చ

**మద్దికెర, జూన్28, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో ఈ పార్టీ, ఆ పార్టీ అనుకోకుండా అన్ని పార్టీలలో వర్గపోరు నడుస్తోంది. అయితే ప్రస్తుతం టీడీపీ పార్టీలో మండల కార్యదర్శిని నియమించేందుకు అధిష్టానం ప్రయత్నాలు చేస్తుంది. పల్లకి మోసిన వారికి పదవులు వస్తాయా... రావా? అని వారు వేయి కళ్లతో వేచి చూస్తున్నారు. పార్టీ కష్టకాలం నుంచి నేటివరకు ఈ పార్టీల్లో వర్గపోరు కనబడుతూనే ఉంది. ఇప్పటివరకు యేడాది పాలనలో కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే కె.ఈ.శ్యాంబాబుకు మండలంలో మంచిపేరు ఉంది. ఈ పేరును ఇలాగే తీసుకురావాలంటే మంచి చేసి, పార్టీ కోసం కష్టపడే వ్యక్తిని మండల కార్యదర్శిగా నియమించాలని అధిష్టానం ప్రయత్నిస్తుంది. పార్టీలో పదవులు పొందిన వారికే మరీ పదవులు ఇస్తే ఎలా...? కొత్త వారికి అవకాశం ఇవ్వాలని కింద స్థాయి కార్యకర్తలు ఆకాంక్ష. మద్దికెర మండలంలో మండల కార్యదర్శి పదవి ఎవరికి వరిస్తుందో వేచి చూడాలి.

# దళిత గ్రామంపై.. వివక్ష..!

- శిధిలావస్థకు చేరిన బ్రిటీష్ కాలం నాటి వంతెన
- మధ్యలో అగిన బ్రిడ్జి నిర్మాణం
- బ్రిడ్జి ఎప్పుడు కూలుతుందోనని గ్రామస్థుల అందోళన
- అధికారుల దృష్టికి తీసుకెళ్లినా బ్రిడ్జి నిర్మాణానికి నోచుకొని వైనం
- వాహనాలు, ఎద్దుల బండ్లు వెళ్ళలేని పరిస్థితి
- ఇబ్బందులో కోల్స్ఆనందాపురం గ్రామస్థులు





**పాములపాడు రూరల్, జూన్ 28, ప్రభాతవార్త:** దళితుల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వాలు పనిచేసు_్తన్నాయని బహిరంగ సభల్లో నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉపన్యాసాలు ఇస్తుంటారు. దళితుల పక్షపాతి అని చెప్పుకుంటుంటారు. ప్రభుత్వాలు మారినా, ఎమ్మెల్యేలు మారినా నేటికి దళిత గ్రామం అయిన కోల్స్ ఆనందాపురం బ్రిడ్జి సమస్య పరిష్కారానికి నోచుకోలేదు...దళిత ఎమ్మెల్యేలు ముగ్గురు మారినా ఆగ్రామానికి బ్రిడ్జి నిరా ్మణం జరగలేదు...నందికోట్కూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు అయి దాదాపు 16 సంవత ్సరాలు అయినప్పటికి ముగ్గురు ఎమ్మెల్యేలు మారినా దళిత గ్రామానికి బ్రిటీష్ కాలం నాటి వంతెన శిధిలావస్థకు చేరుకున్నప్పటికి ఆ గ్రామానికి వంతెన లేక ప్రధాన రహదారి కర్నూలు-అమరావతి రోడ్డుకు గ్రామస్థులు రావాలంటే ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. బ్రిడ్జి ఎప్పుడు కూలుతుందోనని గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. దళిత ఎమ్మెల్యేలు ఎన్నికలు వచ్చినప్పుడల్లా గ్రామానికి బ్రిడ్జి సమస్య తీరుస్తామని హామి ఇవ్వడం వారి పదవికాలం ముగించుకొని వెళ్లడం అనవాయితీగా మారింది...పాములపాడు మండలం జూటూరు మజరా గ్రామం అయిన కోల్స్ ఆనందాపురం ఈ గ్రామం పూర్తిగా దళిత గ్రామం ఈ గ్రామంలో 120 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఒకే సామాజిక తరగతికి చెందిన దళితకుటుంబాలు ఉన్నాయి. కెసి కెనాల్‌పై బ్రిటిష్ కాలంలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరడంతో గ్రామం నుండి రైతులు పండించిన పంటలు రవాణా చేసుకునేందుకు వాహనాలు వెళ్లడానికి గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిటిష్ కాలంలో కెసికెనాల్‌పై నిర్మించిన వంతెనలన్నింటిని కూల్చివేశారు. ఈగ్రామం వద్ద వంతెన అలానే శిథిలావస్థకు చేరుకుంది. దీనిపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఈవంతెన స్థానంలో నూతన వంతెన నిర్మించేందుకు 2007 సంవత ్సరంలో అప్పటి జిల్లా పరిషత్ చైర్మన్ లబ్ది వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. కానీ బ్రిడ్జి నిర్మాణం పిల్లర్స్ వరకు నిర్మించి మధ్యలో కాంట్రాక్టర్ అపేశారు. ఆ నాటి నుండి నేటి వరకు బ్రిడ్జి నిర్మాణం జరగలేదు. ఆతరువాత నందికోట్కూరు ఎస్సీ కాంటెన్సి కావడంతో ఎమ్మెల్యేలు లబ్బి వెంకట స్వామి, ఎక్కలదేవి ఐజయ్య, తోగూరు అర్థర్ ముగ్గురు ఎమ్మెల్యేలు మారినా గ్రామానికి బ్రిడ్జి నిర్మాణం జరగలేదు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా గిత్తా జయసూర్య కొనసాగుతున్నారు ఈప్రభుత్వంలో నైనా బ్రిడ్జి నిర్మాణం జరిగేలా అని గ్రామస్థులు ఎదురుచుస్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఈగ్రామానికి బ్రిడ్జి నిర్మాణం జరగకపోవడంపై దళిత గ్రామంపై వివక్ష చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గ్రామానికి బ్రిడ్జి నిర్మించాలని గ్రామప్రజలు కోరుతున్నారు.


# ఇష్టానుసారంగా..విధులకు హాజరు

: చిప్పగిరిలో సమయపాలన పాటించని ఉద్యోగులు

: ఉద్యోగుల పనితీరుపై పట్టించుకోని పై స్థాయి అధికారులు



**చిప్పగిరి, జూన్, 28, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు బాధ్యతారకంగా విధులు నిర్వహించాల్సిన చిప్పగిరి సచివాలయ ఉద్యోగులు, ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్న సంఘటన మండల కేంద్రంలో చిప్పగిరి సచివాలయంలో చోటు చేసుకుంటూ ఉంది. శనివారం ప్రభాతవార్త సచివాలయాన్ని పరిశీలించగా, ఉదయం 11:40 నిమిషాలైనా ఒక్క ఉద్యోగి కూడా లేకుండా ఖాళీ కుర్చీలతో దర్శనమిస్తూన్న సంఘటన చోటుచేసుకుంది. సచివాలయంలో వివిధ పనుల మీద వచ్చిన ప్రజలు రోజు సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడంతో రాక కోసం ఎదురుచూసి విసుగు చెందుతున్నట్లు ప్రజల ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిబంధనలు పాటించాల్సిన ఉద్యోగులు నిబంధనలో పాటించకుండాష్టారాజ్యంగా విధులకు హాజరవుతూ ఒక్కొక్క రోజు మధ్యాహ్నం 11:30 గంటలైనా పంచాయతీ కార్యదర్శులు మొదలుకొని వివిధ శాఖల అధికారులు పెళ్లి పేరంటానికి హాజరైనట్లు దర్శనమిస్తూనే ఉంటారు. పై అధికారులు తెలిసిన పట్టించుకోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల మేరకు సచివాలయ ఉద్యోగులు స్థానికంగా ఉంటూ విధులు నిర్వహించాలి. అలాంటిది కనీసం సమయపాలన కూడా పాటించడం లేదని ఆరోపిస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు ఎవరో, వివిధ పనుల మీద వచ్చిన ప్రజలు ఎవరో అర్థం కాని స్థితి చిప్పగిరి సచివాలయంలో నెలకొంది. సచివాలయ ఉద్యోగులు యూనిఫామ్ (డ్రెస్ కోడ్) పాటించాల్సి ఉండగా ఈరోజు డ్రెస్ కోడ్ పాటించిన దాఖలాలు లేవు. పంచాయతీ కార్యదర్శిని, మొదలుకొని, డిజిటల్ అసిస్టెంట్, ఏఎన్ఎం, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్, పలువురు ఏ ఒక్కరూ సమయపాలన పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. చిప్పగిరి సచివాలయంలో నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా విధులకు విడతలు విడతలుగా మధ్యాహ్నం వరకు హాజరయ్యే ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని, సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని చిప్పగిరి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## రుద్రవరం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎన్ఎండి.రఫీ

**రుద్రవరం, జూన్ 28, ప్రభాతవార్త**



రుద్రవరం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా ఎన్ఎండి.రఫీ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎస్ఐగా ఉన్న వరప్రసాద్ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ఆళ్లగడ్డ రూరల్ ఎస్ఐగా బదిలీ అయ్యారు. నంద్యాల తాలుకా పోలీస్‌స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎన్ఎండి.రఫీని ఉన్నతాధికారులు రుద్రవరానికి బదిలీ చేయగా ఆయన శనివారం బాధ్యతలు స్వీకరించగా గ్రామస్తులు, పోలీసుసిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## 9 నెలల చిన్నారిపై.. కుక్కదాడి

- చిన్నారి చెవి, ముక్కుకు రక్తగాయాలు

**కొత్తపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:**



ఇంటి బయట ఉన్న 9 నెలల చిన్నారిపై కుక్కదాడి చేసి గాయపరిచిన ఘటన శనివారం మండలంలోని ముసలమడుగు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన విష్ణు, చిన్నారిలకు ఒక్కగాను ఒక్క కూతరు ఉంది. అయితే ఉదయం ఇంటిబయట ఉన్న అరుగువద్ద కూర్చొబెట్టి తల్లి ఇంట్లోకి వెళ్లింది. అంతలోనే ఓ కుక్క ఆ చిన్నారిపై ఒక్కసారిగా దాడిచేసింది. దీంతో ఎడమచేతికి తీవ్ర రక్తగాయాలు అయ్యాయి. చిన్నారిని వెంటనే కుటుంబ సభ్యులు ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఎంఎల్ఏ అఖిలప్రియ సహకారంతో చెరువు అభివృద్ధి పనులు



**రుద్రవరం, జూన్ 28, ప్రభాతవార్త**

ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమాఅఖిలప్రియ సహకారంతో బి.నాగిరెడ్డిపల్లె చెరువు అభివృద్ధిపనులు చేపట్టినట్లు సాగునీటిసంఘం అధ్యక్షులు ఎల్.చిన్ననరసింహులు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ బి.నాగిరెడ్డిపల్లె సోమయాజులపల్లె చెరువుకు సుమారు రూ.6,50,000 మంజూరయ్యాయన్నారు ఈ గ్రాంటుతో చెరువు లోపలికి నీరు పుష్కలంగా రావడం కోసం వంకను లోతుగా తవ్వడానికి వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. మజ్జిగవేణు, భాస్కరరెడ్డి లింగాపురం ప్రసాద్‌ల సహకారంతో పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

## కోటకొండ సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడిఓ


**రుద్రవరం, జూన్ 28, ప్రభాతవార్త**

మండలంలోని కోటకొండ గ్రామసచివాలయాన్ని శనివారం రుద్రవరం ఎంపిడిఓ భాగ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గ్రామంలో పారిశుద్యలోపాన్ని నివారించడంలో భాగంగా ఇంటింటా చెత్తసేకరణ చేయాలని సూచించారు. నీటిట్యాంకులను శుభ్రపరుచడంతో పాటు లీకేజీలను ఆమె తనిఖీ చేశారు. వివిధ సర్వేలపై సమీక్ష నిర్వహించి సిబ్బందికి సూచనలు అందజేశారు.



# దివ్యాంగులకు అన్ని విధాల అండగా ఉంటా : ఎం.పి

**నందికొట్కూరు, జూన్ 28, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విభిన్న ప్రతిభావంతులకు అన్ని విధాలుగా అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్.బైరెడ్డి శబరి అన్నారు. శనివారం స్తానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో అలింకో అసెస్మెంట్ క్యాంప్ ఎడిఐపి పథకం ద్వారా ఉచితంగా సహాయ పరికరాలు ఎంపిక శిబిరానికి ఆమె హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతు దివ్యాంగులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను దశల వారిగా అమలు చేస్తున్నామని, యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌బాబు దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని హామి ఇచ్చారని అందులో భాగంగా నేడు మీకు మంచి సంస్థల ద్వారా అర్హులైన వారందరికి అవసరమైన పరికరాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటికే చాల వరకు అమలు చేశారని, దివ్యాంగులకు అర్హతను బట్టి పించన్లను రూ.6 వేలు, రూ.15వేలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఇల్లు లేని దివ్యాంగులకు రెండు సెంట్లు స్థలంతో పాటు పక్కా గృహాలు మంజూరుకు కృషి చేస్తానని ఎం.పి.తెలిపారు. అనంతరం చెట్టు కింద కూర్చోని ప్రజలు ఇచ్చిన అర్జీలను ఆమె తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధార్‌రెడ్డి, ఆర్డీవో నాగజ్యోతి, ఎంపిడివో సుబ్రమణ్యంశర్మ, తహాసిల్దార్ బి.శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహాక కార్యదర్శి డా.కాకరవాడ చిన్నవెంకటస్వామి, కౌన్సిలర్లు, మండల స్థాయి నాయకులు, దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని కలిసిన నూతన ఈవో పాండురంగారెడ్డి

**బనగానపల్లె, జూన్ 28, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం అయిన యాగంటి శ్రీఉమా మహేశ్వరసా ్వమి దేవస్థానం నూతన అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి బాధ్యతలు చేపట్టి డి పాండురంగారెడ్డి శనివారం రోడ్లు మరియు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శాలువ కప్పి సత్కరించి ఉమా మహేశ్వరస్వామి జ్ఞాపికను అందజేశారు. ఈసందర్భంగా మంత్రి ఆలయ అభివృద్ధి పరిశుభ్రతపై నూతన ఈవోకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మంత్రి సోదరుడు బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందించి శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్‌బాబు, యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి మౌలీశ్వర్‌రెడ్డి, ఆర్ అమరనాథ్‌రెడ్డి, సాధుకొట్టం రామశేఖర్, ఆలయ ప్రధాన అర్చకుడు మహేష్‌శర్మలు ఉన్నారు.



# ఆశా వర్కర్ల నియామకాలలో... నిరుద్యోగ యువతీలకు నిరాశ..!?

: రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్ల ఖాళీలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల

: ఆ నలుగురు ఆశా కార్యకర్తలను అలాగే కొనసాగిస్తారా.. కొత్తవారికి అవకాశం కల్పిస్తారా..

: 60 ఏళ్లు దాటిన వారికి జీవో ఉండడంతో.. అలాగే ఉంచాం

: బైర్లూటి ప్రాథమిక ఇంచార్జి వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్




**ఆత్మకూరు జూన్ 27 ప్రభాతవార్త:** ఆరోగ్యశాఖలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆశా కార్యకర్తల ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఆయా మండలాలు గ్రామాలలో ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ల నియామకాలు చేపట్టేందుకు వైద్య ఆరోగ్యశాఖ ఉన్నత అధికారులు నంద్యాల జిల్లా వ్యాప్తంగా అర్హులైన నిరుద్యోగ యువతి కుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించేందుకు సిద్ధపడుతున్నారు అయితే కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 60 సంవత్సరాలు దాటిన ఆశా కార్యకర్తలను విధి నిర్వహణలో కొనసాగించే విధంగా ఆశా కార్యకర్తల ఖాళీలవుతున్న గ్రామాల పేర్లను పంపించకపోవడంలో వైద్య అధికారులు నిర్లక్ష్యానికి ఆశా కార్యకర్తలు కావాలనుకునే నిరుద్యోగ యువతీకులకు నిరాశే మిగిలిందని చెప్పవచ్చు నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నాలుగు గ్రామాలలో ఖాళీ అవ్వబోతున్న ఆశా కార్యకర్తల వివరాలను ముందస్తుగా అందించడంలో ప్రభుత్వ వైద్య అధికారుల వైపల్యాలు ఎలా ఉన్నాయనేది ఈ విషయం చూస్తే అందరికీ అర్థమవుతుంది ఒకవైపు రాష్ట్రంలో ఆరోగ్యశాఖలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడిచారని విమర్శలు అధికంగా వినిపిస్తున్నాయి ఈ నాలుగు గ్రామాలలో కొందరు ఆశా వర్కర్లను ఇదివరకే రిటైర్డ్ మెంటు తీసుకోవడం జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు మరికొందరు ఆశా కార్యకర్తలు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో మాకు 62 సంవత్సరాల కు రిటైర్మెంట్ ఉంటుందని ప్రత్యేక జీవోలు ఉన్నాయని లేకపోతే మా యూనియన్ అండదండలు పుష్కలంగా ఉన్నప్పటికీ మేము ఆశా కార్యకర్తలు గాని మా డాక్టర్లు మా సిబ్బంది సహకరించే వరకు ప్రభుత్వాన్ని మోసం చేస్తూనే ఉంటామని కొందరు ఆశా వర్కర్లు తమ భావం వ్యక్తం చేస్తున్నారు ఈ నేపథ్యంలోనే ఆ మూడు గ్రామాలలో ఖాళీ కావలసిన ఆశా వర్కర్లను అలాగే కొనసాగించడంలో వైద్య ఆరోగ్యశాఖలో ఎవరి వాటా ఎంత ముట్టింది ఎవరి స్వలాభాల కోసం వారిని కొనసాగిస్తున్నారు అనే విషయం తెలియాల్సి ఉంది ఏది ఏమైనప్పటికీ బైర్లూటి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో నెలకొన్న ఆశా వర్కర్ల సమస్యను ఉన్నతాధికారులు పరిష్కరిస్తారా..? లేక గుట్టు చప్పిడి కాకుండా 60 ఏళ్లు దాటిన వారిని అలాగే కొనసాగిస్తూ కొత్తగా ఆశ కార్యకర్తల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతీ లకు మొండి చేయి చూపిస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం...! ఈ విషయంపై బైర్లూటి ప్రాథమిక ఆరోగ్యశాఖ ఇంచార్జి వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ శనివారం చరవాణి ద్వారా వివరణ కోరగా ఆశా కార్యకర్తల నియామకాలలో బైర్లూటి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్ని గ్రామాలలో ఆశా కార్యకర్తలు ఖాళీలను భర్తీ చేస్తున్నారు అని ఇంచార్జి వైద్యాధికారిని ప్రభాత వార్త శనివారం డాక్టర్ పవన్ కుమార్ చరవాణి ద్వారా మాట్లాడం జరిగింది వైద్యాధికారి చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి మా ప్రాథమిక కేంద్రం పరిధిలో కొత్తగా ఆశా కార్యకర్తలను నియామకాలను చేయడానికి అవకాశం లేదని పాతవారిని కొనసాగించే విధంగా చొరవ తీసుకున్నామని తెలిపారు 60 సంవత్సరాలు దాటిన ఆశా కార్యకర్తలకు ప్రత్యేక జీవో నెంబర్ ఉందని వివరించారు బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆశ కార్యకర్తల ఎలాంటి ఖాళీలు లేవని తెలియజేశారు

## పారదర్శకంగా సచివాలయ కార్యదర్శుల బదిలీలు..

: నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**కర్నూలు, జూన్ 28, ప్రభాతవార్త :** శనివారం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 5 మార్గదర్శకాల ప్రకారం ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అర్బన్ సచివాలయాల కార్యదర్శుల బదిలీలు పారదర్శకంగా చేపట్టినట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాల్లో బదిలీలపై కౌన్సిల్ నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మొత్తం 308 సచివాలయాలు ఉండగా, 173 అడ్మినిస్ట్రేటివ్, 235 ఎడ్యుకేషన్, 248 వెల్ఫేర్, 208 శానిటేషన్ కార్యదర్శులు ఒకేచోట ఐదేళ్లు పూర్తి చేసుకున్నారన్నారు. వీరికి ప్రస్తుతం పని చేస్తున్న వార్డు, వారి సొంత వార్డు మినహా ఇతర వార్డులకు బదిలీలు చేయనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఆదివారం ప్లానింగ్, అమెనిటీస్ కార్యదర్శుల బదిలీలపై కౌన్సిల్ జరగనుందని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ఆర్‌ఓ జునైద్, ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వర్ రెడ్డి, ఆదోని కమిషనర్ ఎం.క్రిష్ణ, నందికొట్కూరు కమిషనర్ బేబి, డోన్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, ఎమ్మిగనూరు కమిషనర్ ఎం.గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల మున్సిపాల్టీని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి ఫరూక్



**నంద్యాల, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి**

నంద్యాల మున్సిపాల్టీని రాష్ట్రన్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫరూక్ మున్సిపల్ కమీషనర్ శేషన్న, మున్సిపల్ ఎఇ గుర్రప్పల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. నంద్యాల మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శేషన్నతో సిబ్బంది ఏ విధంగా వ్యవహరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించి మున్సిపాల్టీ పురోభివృద్ధికి తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రుద్రవరం ఫారెస్ట్ రేంజర్ శ్రీపతినాయుడు బదిలీ



**రుద్రవరం, జూన్ 28, ప్రభాతవార్త**

రుద్రవరం ఫారెస్ట్‌రేంజర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీపతినాయుడు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో అహోబిలం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న మురు_్తజా ఇంచార్జి రేంజ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా రుద్రవరం రేంజ్ ఆఫీసర్ శ్రీపతినాయుడు అనంతపురం సోషల్ ఫారెస్టుకు బదిలీ అయ్యారు. శ్రీపతినాయుడు రిలీవ్ కాగా మురు_్తజా బాధ్యతలు స్వీకరించారు. బదిలీ అయిన శ్రీపతినాయుడు, ఇంచార్జిగా బాధ్యతలు స్వీకరించిన ముర్తుజాలను సిబ్బంది శనివారం శాలువా, పూలమాలలతో సన్మానించారు.